# ప్రజాజ్యోతి

## భద్రాద్రి కొత్తగూడెం

మంగళవారం | 2 | ఏప్రిల్ | 2024 | పేజీలు : 4


## శిక్షణ కేంద్రాలను పరిశీలించిన జిల్లా ఎన్నికల అధికారి ప్రియాంక అల



*భద్రాద్రి కొత్తగూడెం బ్యూరో, ఏప్రిల్ 01, ప్రజాజ్యోతి:*

పార్లమెంటు ఎన్నికల్లో విధులు నిర్వహించు సిబ్బంది ఈవియం, వివిప్యాట్ల వినియోగంపై అవగాహన కలిగి ఉండాలని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ డాక్టర్ ప్రియాంక అలా తెలిపారు . సోమవారం కొత్తగూడెం సింగరేణి మహిళా డిగ్రీ కళాశాల , లక్ష్మీదేవిపల్లి మండలం శ్రీ రామచంద్ర ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాల నందు శిక్షణా తరగతులను

మిగతా 2 లో..



# చూద్దాం.. చేద్దాం..!



- పార్లమెంటు ఎన్నికలపై లీడర్లలో నిస్తేజం
- అసెంబ్లీ ఎన్నికల నాటి ఊపు కనిపించని కాంగ్రెస్
- అధికారం కోల్పోయిన బాధలో బీఆర్ఎస్

**పార్లమెంటు ఎన్నికల షెడ్యూల్ విడుదలై నామినేషన్ల గడువు సమీపిస్తున్నా రాజకీయ నాయకుల్లో ఊపు కనిపించడం లేదు. దాదాపు అన్ని పార్టీల లీడర్లలో నిస్తేజం ఆవరించినట్లుగా కనిపిస్తోంది. పార్లమెంటు ఎన్నికల గురించి నాయకుల దగ్గర ప్రస్తావిస్తే ఇంకా టైం ఉందిగా చూద్దాం.. చేద్దాం అన్నట్లుగా మాట్లాడుతున్నారు. అభ్యర్థులు వచ్చిన రోజు తప్ప అసెంబ్లీ ఎన్నికలనాటి ఇంట్రెస్టు లీడర్లలో ఏమాత్రం కనిపించడంలేదు. అధికార పార్టీతోసహా అన్ని పార్టీల పరిస్థితి ఇలాగే ఉంది.**

*భద్రాచలం, ఏప్రిల్ 1 (ప్రజాజ్యోతి):*

భద్రాచలం అసెంబ్లీ నియోజకవర్గం మహబూబాబాద్ పార్లమెంటు స్థానం పరిధిలో ఉంది. రాష్ట్రంలో పార్లమెంట్ ఎన్నికల సందడి మొదలైనప్పటికీ భద్రాచలంలో ఆ ఛాయలు కనిపించడంలేదు. మహబూబాబాద్ స్థానం నుంచి ఎంపి ఎన్నికల బరిలో నిలిచే అభ్యర్థులను ఇప్పటికే ప్రధాన పార్టీలు ప్రకటించాయి. కాంగ్రెస్ నుంచి మాజీ కేంద్ర మంత్రి పోరిక బలరామ్ నాయక్, బిఆర్ఎస్ నుంచి సిట్టింగ్ ఎంపి మాలోతు కవిత, బిజెపి నుంచి మాజీ ఎంపి సీతారామ్ నాయక్‌ల పేర్లను ఆయా పార్టీలు ఎంపి అభ్యర్థులుగా ప్రకటించాయి. ఈ ముగ్గురు అభ్యర్థులు కూడా ఇప్పటికే ఓసారి భద్రాచలం పర్యటనకు వచ్చి వెళ్ళారు. అభ్యర్థులు వచ్చివెళ్ళినా ఎలక్షన్ ఊపు కనిపించడంలేదు. అధికార, ప్రతిపక్ష పార్టీల నాయకులు సైతం నిస్తేజంలో కనిపిస్తున్నారు. పార్టీల వారీగా పరిశీలిస్తే...అసెంబ్లీ ఎన్నికల ఊపు అధికార కాంగ్రెస్ పార్టీలో కనిపించడం లేదు.

అధికారం లక్ష్యంగా అసెంబ్లీ ఎన్నికల్లో తామంతా ఒక్కటే అన్నట్లుగా కలసికట్టుగా అడుగులు వేసిన కాంగ్రెస్ నాయకులు ఎన్నికల అనంతరం పార్టీ పవర్‌లోకి రావడం, దానికితోడు ఖమ్మం జిల్లా నుంచి భట్టి విక్రమార్క, తుమ్మల నాగేశ్వరరావు, పొంగులేటి శ్రీనివాసరెడ్డిలకు మంత్రి పదవులు లభించడంతో బహిర్గతం కానప్పటికీ పార్టీ క్యాడర్ మూడు గ్రూపులుగా విడిపోయి పనిచేస్తున్నట్లు తేటతెల్లమౌతోంది. పార్టీ క్యాడర్ కాంగ్రెస్ పార్టీ వంద రోజుల పాలనను హైలెట్ చేయకుండా తమ నాయకులను హైలెట్ చేస్తూ సోషల్ మీడియా వేదికగా పోస్టులు పెట్టడమే ఇందుకు నిదర్శనం.

ఇదిలా ఉంటే మూడు మంత్రి పదవులు ఉమ్మడి ఖమ్మం జిల్లా అధికారులను ముచ్చెమటలు

మిగతా 2 లో..



## శిక్షణ తరగతులను పరిశీలించిన ఐటీడీఏ పీవో ప్రతిక్ జైన్

**సిబ్బంది ఈవియం, వివిప్యాట్ల వినియోగంపై అవగాహన కలిగి ఉండాలి..**




3లో

## జోరుగా క్రికెట్ బెట్టింగ్

**- అనే కథనం ప్రజాజ్యోతిలో రావడంతో ఆరా తీస్తున్నట్లు సమాచారం**

**క్రికెట్ బెట్టింగ్‌పై నిఘా పెట్టినట్లు సమాచారం**

*బూర్గంపహాడ్, ఏప్రిల్ 1, ప్రజాజ్యోతి*

బెట్టింగులతో గ్రామయువత అప్పుల ఊబిలో కోరుకు పోతున్నారని అప్పులు కట్టలేక సూసైడ్ చేసుకున్న సందర్భాలు లేకపోలేదని ప్రజా జ్యోతి కథనంతో పోలీసుల ఆరా తీయడం అభినందనీయమని పలువురు ప్రజా జ్యోతి కథనాన్ని ప్రశంసిస్తున్నారు. ఐపీఎల్ సీజన్ మొదలైన నాటి నుండి యువత గుంపులు గుంపులుగా ఓచోట చేరి ఆన్లైన్ బెట్టింగులు పెడుతున్నారని వారి పై ప్రత్యే కంగా ఏర్పాటు చేస్తే కట్టడి చేసే అవకాశం ఉంటుంది తద్వారా యువత బెట్టిం గులు జోలికి వెళ్లకుండా తల్లిదండ్రుల నుండి ముందు కౌన్సిలింగ్ ఇప్పించా లని మేధావులు కోరుకుంటున్నారు ఇకనైనా బెట్టింగ్ భూతం నుండి యువత దారి మళ్ళీ ఈజీమని కోసం చెడు మార్గాలకు వెళ్లకుండా తల్లిదండ్రులు చదువులపై శ్రద్ధ చూపే విధంగా ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటే బాగుంటుంది ఏది ఏమైనప్పటికీ బెట్టింగులు భూతం నుండి యువత మంచి మార్గాల వైపు నడవాలని ఆశిద్దాం.


# చూద్దాం.. చేద్దాం..!

(మొదటి పేజీ తరువాయి)

పోయిస్తుండగా వారి అనుచరులు స్థానికంగా తమదే పైచేయి అని హడావుడి చేస్తున్నారు. మహబూబాబాద్ పార్లమెంటు ఎన్నికల ఇన్చార్జి బాధ్యతలను కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర మంత్రి తుమ్మల నాగేశ్వరరావుకు అప్పగించడంతో అసెంబ్లీ నియోజకవర్గాలు, ఆయా పరిధిలోని మండలాల్లో తుమ్మల అనుచరులకే పార్లమెంటు ఎన్నికల్లో ప్రాధాన్యత లభించవచ్చని పార్టీలో గుసగుసలు మొదలైనాయి. ఇది పొంగులేటి, భట్టి వర్గీయులకు సంతృప్తికరంగా లేదు. భద్రాచలంలో పార్టీ ఇప్పటికే మూడు గ్రూపులు అన్నట్లుగా కనిపిస్తుంటే బిఆర్ఎస్ నుంచి ఎమ్మెల్యేగా గెలిచిన డాక్టర్ తెల్లం వెంకట్రావు సైతం తన వెంట వచ్చే వారితో కలిసి ఎంపి ఎన్నికలకు ముందే కాంగ్రెస్ పంచన చేరడం ఖాయమని తేలడంతో అది కాంగ్రెస్ సీనియర్లకు ఇబ్బంది కరంగా తయారైంది. ఎన్నికల పెత్తనం ఎవరి చేతికి దక్కుతుందనేది హాట్ టాపిక్‌గా మారింది. ఈ అస్పష్టమైన పరిణామాల మూలంగానే పార్లమెంట్ ఎన్నికలకు సంబంధించి కాంగ్రెస్‌లో ఊపు కనిపించడం లేదని రాజకీయ పరిశీలకులు భావిస్తున్నారు. ఇక అసెంబ్లీ ఎన్నికల ఓటమిని జీర్ణించుకోలేకపోతున్న బిఆర్ఎస్ పార్టీ పరిస్థితి రోజురోజుకు దిగజారుతోందని పరిశీలకులు భావిస్తున్నారు. రేవంత్‌రెడ్డి సర్కార్ బిఆర్ఎస్ పార్టీని ఉక్కిరి బిక్కిరి



చేస్తుందనేది యదార్థం. అందుకే బిఆర్ఎస్ శ్రేణులు పక్కచూపులు చూస్తున్నట్లుగా తెలుస్తోంది. కొందరు అధికార కాంగ్రెస్ పార్టీలో చేరడానికి ఆసక్తి కనపరుస్తుంటే మరికొందరు కేంద్రంలో అధికారంలో ఉన్న బిజెపిలో చేరడానికి దారులు వెతుకుతున్నారు. తెలంగాణ రాష్ట్రంలో 17 పార్లమెంటు స్థానాలు ఉండగా అధికార కాంగ్రెస్ పార్టీ ఎక్కువ స్థానాలు గెలుచుకుంటే ఆ పార్టీలో చేరాలని లేదంటే బిజెపిలో చేరడానికి కొందరు నాయకులు రాజకీయ పరిస్థితులను అంచనా వేస్తూ లెక్కలు వేసుకుంటున్నట్లుగా తెలుస్తోంది. పార్లమెంటు ఎన్నికల్లో ప్రచారానికి వెళ్లకుండా ఏదో ఒక వంకతో ఎన్నికలకు దూరంగా ఉండాలని కొందరు బిఆర్ఎస్ నాయకులు ఎత్తుగడతో ఉన్నట్లు తెలుస్తోంది. రాష్ట్రంలో అసెంబ్లీ ఎన్నికల ఓటమి నుంచి తేరుకోలేక పోతున్న బిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు ఇంకా నిరాశా, నిస్పృహల్లోనే కనిపిస్తున్నారు. పార్లమెంట్ ఎన్నికలపై గులాబీ నేతలు పెద్దగా ఆసక్తి కనబర్చడం లేదు. ఇక బిజెపి విషయానికి వస్తే ఆ పార్టీ కేంద్రంలో అధికారంలో ఉన్నప్పటికీ భద్రాచలం ప్రాంతంలో కమలనాథుల ప్రభావం అంతగా లేదని చెప్పవచ్చు. అసెంబ్లీ ఎన్నికల్లోను ఆ పార్టీ అభ్యర్థికి భద్రాచలంలో డిపాజిట్ రాలేదు. ఇది ముమ్మాటికి స్థానిక నాయకుల వైఫల్యంగానే ప్రజలు భావిస్తున్నారు నాయకత్వ వైఫల్యాన్ని సరిచేయడంలో బిజెపి అగ్రనాయకత్వం భద్రాచలం ప్రాంతంపై అంతగా దృష్టి పెట్టడంలేదనే ఆరోపణలు ఉన్నాయి. భద్రాచలం నుంచి విడదీసి ఆంధ్రాలో కలిపిన 5 గ్రామపంచాయతీలను తిరిగి భద్రాచలంలో కలుపుతామనే హామీ బీజేపీ ఇచ్చినా ఆ పార్టీకి హైప్ పెరుగుతుందని రామభక్తులు, భద్రాద్రి ప్రజలు కోరుతున్నారు.



కేంద్రం నుంచి ఈ హామీని ఇప్పించడంలో సైతం బిజెపి నాయకులు వెనుకబడ్డారనే విమర్శలున్నాయి. అనునిత్యం అయోధ్య జపం చేసే బిజెపి నాయకులు దక్షిణ అయోధ్యగా భాసిల్లుతున్న భద్రాచలంపై కనీస శ్రద్ధ చూపడంలేదనే ఆరోపణలు కోకొల్లలు. ఈ ప్రాంత నాయకత్వం మొక్కుబడిగా పనిచేయడం వల్లనే పార్టీ పెరగడంలేదనేది యదార్థం. పార్టీ పెరుగుదలకు అవసరమైన చర్యలు చేపట్టడంలో బిజెపి అగ్ర నాయకత్వం సైతం విఫలమైందనే విమర్శలు లేకపోలేదు. అందుకే ఎదుగుబొదుగు లేకుండా పార్టీ పరిస్థితి ఎక్కడ వేసిన గొంగళి అక్కడే అన్నట్లు నెలకొందని కమలం కార్యకర్తలు అంగీకరించడం గమనార్హం. భద్రాచలం అసెంబ్లీ నియోజకవర్గంలో పార్లమెంటు ఎన్నికలకు సంబంధించి ప్రధాన పార్టీల స్థితిగతులు ఇలా ఉంటే ఉభయ కమ్యూనిస్టుల అంతరంగం అంతుచిక్కకుండా ఉంది. ఇక చంద్రబాబు పవన్ కళ్యాణ్‌ల అభిమానులు ఆంధ్రప్రదేశ్‌లో జరిగిన ఒప్పందం ప్రకారం తెలంగాణలో బిజెపి అభ్యర్థులకు మద్దతు పలుకుతారా లేక స్థానిక రాజకీయ పరిస్థితులను బట్టి ఆత్మప్రభోదం మేరకు ఎంపి ఎన్నికల్లో పనిచేస్తారా అనేది వేచి చూడాలి. రాష్ట్రంలో పార్లమెంట్ ఎన్నికల సందడి కనిపిస్తున్నప్పటికీ భద్రాచలం అసెంబ్లీ పరిధిలో ప్రస్తుత రాజకీయ పరిస్థితి నిస్తేజంగా ఉంది.

# శిక్షణ కేంద్రాలను పరిశీలించిన జిల్లా ఎన్నికల అధికార ప్రియాంక అల





(మొదటి పేజీ తరువాయి)

ఆమె పరిశీలించారు. పోలింగ్ విధులు నిర్వహించు సిబ్బందికి ఫారం 12, ఫారం 12-ఏలను శిక్షణా కార్యక్రమాలు నిర్వహించు కేంద్రాలలో అందచేస్తున్నట్లు చెప్పారు. విధులు నిర్వహించు సిబ్బంది అదే నియోజకవర్గంలో విధులు కేటాయించినట్లయితే వారు ఈడిని తీసుకోవడం ద్వారా (ఎన్నికలు విధులు ధృవీకరణ పత్రం) ద్వారా ఓటుహక్కు వినియోగించుకునేందుకు ఫారం 12ఏలను అందచేయాలని చెప్పారు. ఓటు ఉన్న పార్లమెంటు నియోజకవర్గం కాకుండా మరొక నియోజకవర్గంలో విధులు కేటాయించినట్లయితే అటువంటి వారు పోస్టల్ బ్యాలెట్ వినియోగించుకునేందుకు ఫారం నెంబరు 12 ద్వారా దరఖాస్తు చేసుకోవాలని చెప్పారు. ఈవియంకు వివిప్యాట్లు అనుసంధానం చేయడంపై అవగా హన కల్పిస్తున్నామని సిబ్బంది ఇట్టి విషయంలో పూర్తిగా అవగాహన పెంపొందించుకోవాలని చెప్పారు. పోలింగ్ కేంద్రంలో నమోదైన ఓట్లు వివరాలను ప్రిసైడింగ్ అధికారులు 17 సి ద్వారాను, రిజిష్టర్ ఆఫ్ ఓటర్సు వివరాలను 17-ఏ ద్వారాను అందచే యాలని చెప్పారు. పోలింగ్ కేంద్రం లో ఈడిసి ద్వారా ఓటుహక్కు వినియోగించు కున్న ఓటరు వివరా లను కూడా నమోదు చేయాలని చెప్పారు. విధులు కేటాయించబడిన సిబ్బంది అందరూ విధులకు హాజర య్యారా లేదా అన్ని వివరాలను సంబంధిత రిటర్నింగ్ అధికారులను అడిగి తెలుసు కున్నారు. హాజరు కాని వారిపై ఎన్నికల సంఘ నియమ నిబంధనలు ప్రకారం చర్యలు తీసుకో నున్నట్లు చెప్పారు. పోలింగ్ మెటీరి యల్ పంపిణీ చేయు రోజున సిబ్బందికి చెక్లిస్టును అందచేయాలని అట్టి చెక్ లిస్టు ప్రకారం మెటీరియల్ తీసుకునేటపుడు పరిశీలన చేయడానికి సులభతరమవుతుందన్నారు. ఈ రోజున నిర్వహిస్తున్న మొదటి శిక్షణా కార్యక్ర మానికి కొత్తగూడెంనకు 277 మంది, అశ్వారావుపేటకు 282మంది, ఇల్లందునకు 240 మంది, పినపాకకు 270 మంది భద్రాచలం నకు 210 మంది మొత్తం 1279 మందికి గాను 90 మంది గై హాజరు అయినారు. వారికీ షాకాజ్ నోటీసు లు జరిచేయావల్సిందిగా కలెక్టర్ అధికారులను ఆదేశించారు. పోలింగ్ విధులు నిర్వహించు సిబ్బందికి మాస్టర్ ట్రైనర్స్ పవర్పా యింట్ ప్రజెంటేషన్ ద్వారా వివరిస్తు న్నట్లు చెప్పారు. గతంలో విధులు నిర్వహిం చిన అనుభవం సిబ్బందికి ఉన్నదని, అందువలన ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా జాగ్రత్తలు తీసుకుని ఎన్నికలు ప్రశాంతంగా, సజావుగా నిర్వహించడానికి కృషి చేయాలని కలెక్టర్ పిలుపునిచ్చారు. ఈ కార్యక్ర మాలలో కొత్తగూడెం ఏ ఆర్ ఓ మధు, ఇల్లందు ఏ ఆర్ఓ కాశయ్య, భూమి మరియు కొలతలు శాఖ ఏ డి కుసుమ కుమారి, ఇరిగేషన్ ఈ ఈ అర్జున్ రావు, ఇల్లందు తాసిల్దార్ రవి కుమార్, కొత్తగూడెం తహసీల్దార్ పుల్లయ్య, సుజాతానగర్ తహసీల్దార్ శిరీష పాల్గొన్నారు.

# శిక్షణ తరగతులను పరిశీలించిన ఐటీడీఏ పీవో ప్రతీక్ జైన్

**సిబ్బంది ఈవియం, వివిప్యాట్ల వినియోగంపై అవగాహన కలిగి ఉండాలి..**

*భద్రాద్రి కొత్తగూడెం బ్యూరో, ఏప్రిల్, 1, ప్రజాజ్యోతి:*



పార్లమెంటు ఎన్నికల్లో విధులు నిర్వహించు సిబ్బంది ఈవియం, వివిప్యాట్ల వినియోగంపై అవగాహన కలిగి ఉండాలని పినపాక నియోజక వర్గం ఎలక్ట్రోరల్ రిజిస్ట్రేషన్ అధికారి భద్రాచలం ఐటిడిఏ పిఓ ప్రతీక్ జైన్ తెలిపారు. సోమవారం పాల్వంచ లోని అనుబోస్ ఇంజనీరింగ్ కళాశాలలో జరుగుతున్న ప్రిసైడింగ్ ఆఫీసర్లు, అసిస్టెంట్ ప్రిసైడింగ్ ఆఫీసర్ల శిక్షణా తరగతులను మరియు అసెంబ్లీ కాన్స్టెన్సీ లెవెల్ మాస్టర్ ట్రైనిలు ఎన్నికల వీధులకు హాజరైన సిబ్బందికి ఇస్తున్న శిక్షణను ఆయన పరిశీలించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ పోలింగ్ విధులు నిర్వహించు సిబ్బందికి ఫారం 12, ఫారం 12–ఏలను శిక్షణా కార్యక్రమాలు నిర్వహించు కేంద్రాలలో అందచేస్తున్నట్లు చెప్పారు. విధులు నిర్వహించు సిబ్బంది అదే నియోజకవర్గంలో విధులు కేటాయించినట్లయితే వారు ఈడిని తీసుకోవడం ద్వారా (ఎన్నికలు విధులు ధృవీకరణ పత్రం) ద్వారా ఓటుహక్కు వినియోగించు కునేందుకు ఫారం 12ఏలను అందచేయాలని చెప్పారు. ఓటు ఉన్న పార్లమెంటు నియోజకవర్గం కాకుండా మరొక నియోజకవర్గంలో విధులు కేటాయించినట్లయితే అటువంటి వారు పోస్టల్ బ్యాలెట్ వినియోగించుకునేందుకు ఫారం నెంబరు 12 ద్వారా దరఖాస్తు చేసుకోవాలని చెప్పారు. ఈవియంకు వివిప్యాట్లు అనుసంధానం చేయడంపై అవగాహన కల్పిస్తు న్నామని సిబ్బంది ఇట్టి విషయంలో



పూర్తిగా అవగాహన పెంపొందించు కోవాలని చెప్పారు. పోలింగ్ కేంద్రంలో నమోదైన ఓట్లు వివరాల ను ప్రిసైడింగ్ అధికారులు 17 సి ద్వారాను, రిజిష్టర్ ఆఫ్ ఓటర్సు వివరాలను 17–ఏ ద్వారాను అందచేయాలని చెప్పారు. పోలింగ్ కేంద్రంలో ఈడిసి ద్వారా ఓటుహక్కు వినియోగించుకున్న ఓటర్ వివరాలను కూడా నమోదు చేయాలని అన్నారు. పోలింగ్ మెటీరియల్ పంపిణీ చేయు రోజున సిబ్బందికి చెక్లిస్టును అందచేయాలని అట్టి చెక్ లిస్టు ప్రకారం మెటీరియల్ తీసుకునేటపుడు పరిశీలన చేయడానికి సులభతర మౌతుందని ఈ శిక్షణకు 254 మంది సిబ్బంది హాజరయ్యారని, పోలింగ్ విధులు నిర్వహించు సిబ్బందికి మాస్టర్ ట్రైనర్స్ పవర్పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వివరిస్తున్నట్లు చెప్పారు. గతంలో విధులు నిర్వహించిన అనుభవం సిబ్బందికి ఉన్నదని, అందువలన ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా జాగ్రత్తలు తీసుకుని ఎన్నికలు ప్రశాంతంగా, సజావుగా నిర్వహించడానికి కృషి చేయాలని ఆయన ఎన్నికల సిబ్బందికి సూచించారు. ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ ఏ ఈ ఆర్ వో రాఘవరెడ్డి నోడల్ ఆఫీసర్ బాబురావు తాసిల్దారులు ఎన్నికల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# విజయ్ గాంధీని పరామర్శించిన ఆళ్ళపల్లి

*బూర్గంపహాడ్, ఏప్రిల్ 1, ప్రజాజ్యోతి*



గత 10 రోజులనుండి విప రీతమైన జ్వరంతో బా ధపడుతూ చికిత్స పొందుతున్న నియోజ కవర్గ కాం గ్రెస్ పార్టీ నాయకులు, మాజీ జడ్పీటీసీ బట్టా విజయ్ గాంధీనీ సోమవారం ఆళ్లపల్లి గుండాల కాంగ్రెస్ కమిటీ సభ్యులు పరామర్శించారు. ఆరోగ్య పరిస్థితులు,యోగక్షేమాలపై ఆత్మీయంగా పలక రించారు. పరామర్శించిన వారిలో అల్లపల్లి, గుండాల కాంగ్రెస్ పార్టీ అధ్య క్షులు పాయం రామనరసయ్య , కోడెం ముత్యమాచారి సీనియర్ కాంగ్రెస్ నాయకులు పొంబోయిన ముత్తయ్య తదితర కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

# ధాన్యం కొనుగోలు కేంద్రాలు ప్రారంభం

*బూర్గంపహాడ్, ఏప్రిల్ 1, ప్రజాజ్యోతి:*

ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం ఆధ్వర్యంలో దాన్ని కొనుగోలు కేంద్రాలు సోమవారం ఏడిఏ తాతారావు ప్రారంభించారు మండల కేంద్రంలోని మార్కెట్ యార్డ్ నందు, మండల పరిధిలోని మోరం పల్లి బంజర్, సోంపల్లి, లక్ష్మీపురం, కృష్ణ సాగర్, ఇరవెండి లలో వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించారు. ఈ కార్యక్రమము లో ఏ డి ఏ తాతారావు మాట్లాడు తూ... బూర్గంపహాడ్ నాగినేని ప్రోలు సంజీవరెడ్డి పాలెం గ్రామాల రైతులు మండల కేంద్రం లోని మార్కెట్ యార్డ్ నందు వరి ధాన్యాన్ని అమ్ము కోవాలని మిగతా గ్రామాల రైతులు ఆయా గ్రామాల్లో ఏర్పాటు చేసిన ధాన్యం కేంద్రాల్లో అమ్ముకోవాలని సూచిం చారు. రైతులు తమ వరి ధాన్యాన్ని ఆరబెట్టు కొని FAQ నిబంధనలు ప్రకారం కొనుగోలు కేంద్రాలకు తీసుకొని వచ్చి మద్దత్తు ధర కు అమ్ముకోవాలని తెలియ జేశారు. ఈ కార్యక్రమములో మార్కె ట్ కమిటీ గ్రేడ్ 3 సెక్రటరీ నిర్మల వ్యవసాయ



శాఖ అధికారి శంకర్, పర్యవేక్షణ అధికారి శ్రీనివాస రావు, పిఎసిఎస్ సీఈవో బీ వి ప్రసాద్, సంఘ సిబ్బంది, రైతులు పాల్గొన్నారు.

# కాంట్రాక్ట్ కార్మికుల పని వేళలు మార్చాలి : ఐఎఫ్‌టియు




*మణుగూరు రూరల్, ఏప్రిల్ 01, ప్రజాజ్యోతి:*

వేసవి అత్యధిక ఉష్ణోగ్రతల నేపథ్యంలో పారిశుద్ధ్యం, సులబ్ కర్మచారి, రోడ్స్ క్లీనింగ్, ఉద్యానవనాలు, నర్సరీలు తదితర మండుటెండలో పనిచేసే సింగరేణి కాంట్రాక్ట్ కార్మికుల పని వేళలు మార్చాలని సింగరేణి కాలరీస్ కాంట్రాక్ట్ వర్క ర్స్ యూనియన్ ఐ ఎఫ్ టి యు మణుగూరు ఏరియా అధ్యక్షులు ఏ మంగీలాల్ సింగరేణి యాజమాన్యాన్ని కోరారు. శనివారం సాయంత్రం పీవీ కాలనీ మల్లా రం రామాలయం అడ్డా పారిశుద్ధ్య కాంట్రాక్ట్ కార్మికులతో కలిసి ఆయన మా ట్లాడారు, ఎండల తీవ్రత నేపథ్యంలో ఎండలో పని చేయాలంటే కాంట్రాక్ట్ కార్మికులు ఇబ్బంది పడుతున్నారని, వారి ఇబ్బందులను పరిగణలోకి తీసు కొని ప్రతి సంవత్సరం లాగానే ఈ సంవత్సరం కూడా ఉదయం 6 గంటల నుండి మధ్యాహ్నం వరకు పనివేళలా మార్పుకు ఏరియా యాజమాన్యం తగు చర్యలు చేపట్టాలని కోరారు. అలాగే పర్మినెంట్ కార్మికులతో పాటు కాంట్రాక్ట్ కార్మికులకు, ప్రైవేటు వాహన డ్రైవర్లకు, ప్రైవేట్ సెక్యూరిటీ గార్డ్ లకు ,కోల్ ట్రాన్స్ పోర్ట్ టిప్పర్ డ్రైవర్లకు, ఓబి వర్కర్లకు ఓ ఆర్ ఎస్ మరియు మజ్జిగ ప్యాకెట్లు సకాలంలో అందజేయాలని కోరారు. ఓ బి కంపెనీలలో దుమ్ము ధూళి నివారణతో పాటు గనిలో చలువ పందిళ్ళు ఏర్పాటు చేయాలని కోరారు. అత్యవసర సేవలకై ఆయా గనులు డిపార్ట్మెంట్ ల వద్ద ప్రథమ చికిత్స కేంద్రాల ను ఏర్పాటు చేయటంతో పాటు వడదెబ్బ తగలకుండా ఎలాంటి జాగ్రత్తలు తీసుకోవాలో కాంట్రాక్ట్ వర్కర్లకు సింగరేణి వైద్యులతో అవగాహన కల్పిం చాలని కోరారు. ఈ కార్యక్రమంలో కారం భీమయ్య, మంగయ్య, రంగయ్య, నాగరాజు, ఉప్పయ్య, శ్రీరాములు, శీను, రాంబాబు, లక్ష్మీ, కృష్ణమ్మ,మునెమ్మ, సుశీల తదితరులు పాల్గొన్నారు.

# ఓసి-4 మేనేజర్ ను సన్మానించిన ఐఎన్టీయూసీ నాయకులు

*మణుగూరు, ఏప్రిల్ 1, ప్రజాజ్యోతి*



మణుగూరు ఏరియాకు ఇటీవల బదిలీ అయ్యి వ చ్చిన రమణ రెడ్డిని వారి చాం బర్లో ఐఎన్టీయూసీ ఏరి యా ఉపాధ్యక్షుడు కృష్ణం రాజు ఆధ్వర్యంలో శనివా రం ఘనంగా సన్మానిం చారు. వారు మాట్లాడుతూ గతంలో కార్పొ రేట్ ఏరియాలో పనిచేసి గుణాత్మక మార్పులకు శ్రీకారం చుట్టి మణుగూరు కు కొత్తగూడెం కార్పొరేట్ నుంచి బదిలీ అయి రావడం పట్ల సంతోషం వ్యక్తం చేస్తూ ఉత్పత్తి ఉత్పాదకలతో పాటు కార్మికుల సమస్యల పరిష్కారంలో ఏరి యాలో గెలుపొందిన యూనియన్ గా తమ వంతు సహాయం అందిస్తామని నాయకులు తెలిపారు. ఓపెన్ కాస్ట్ 4లో ఉన్న సమస్యలను వారి దృష్టికి తీసుకువెళ్లారు. ఈ కార్య క్రమంలో బ్రాంచ్ కార్యదర్శి గట్టయ్య యాదవ్, షాబుద్దీన్, ఎస్ రాములు, జయరాజ్ నాయుడు, ఎం శ్రీనివాస్, బుర్ర వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

# చెక్ పోస్టులో లక్ష 20 వేలు పట్టివేత

*బూర్గంపహాడ్ ఏప్రిల్ 1 ప్రజాజ్యోతి*



బూర్గంపహాడ్ మండల పరిధిలోని మోరంపల్లి బంజర గ్రామంలో ఎన్నికల నేపద్యంలో ఏర్పాటు చేసిన చెక్పోస్ట్ వద్ద సోమవారం వాహన తనిఖీల్లో భాగంగా లక్ష 20 వేల రూపా యలు నగదు పట్టుకున్నారు. చెక్పోస్ట్ ఇంచార్జ్ ఈ నగదు మొత్తాన్ని మండల కేంద్రంలోని స్థానిక పోలీస్ స్టేషన్లో అందజేశారు . కాగా పట్టుబడిన నగదు వివి ఫ్యాషన్స్ యజమాని శశి కుమార్ భద్రాచలం కు చెందిన వ్యక్తివి ఎటువంటి పత్రాలు లేకపోవడంతో ఈ నగదును సీజ్ చేసినట్లు తెలిపారు.

## బాలుర ఆశ్రమ పాఠశాలను సందర్శించిన ఖమ్మం జిల్లా కలెక్టర్ యువరాజ్





**భద్రాద్రి కొత్తగూడెం బ్యూరో, ఏప్రిల్ 01, ప్రజాజ్యోతి:**
ఎండలు ముదురుతున్నందున హాస్టల్లో ఉండి చదువుతున్న విద్యార్థులకు మెనూ ప్రకారం పుష్టికరమైన ఆహారంతో పాటు ఆరోగ్యపరంగా వారికి ప్రత్యేక జాగ్రత్తలు తీసుకోవాలని ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి ప్రతీక్ జైన్ అన్నారు. సోమవారం నాడు పాల్వంచలోని కిన్నెరసాని బాలుర ఆశ్రమ పాఠశాలను ఉమ్మడి ఖమ్మం జిల్లా శిక్షణ కలెక్టర్ యువరాజ్ మర్మాడ్ తో కలిసి ఆయన సందర్శించారు. పాఠశాలలోని తరగతి గదులు, వంటశాలను, డైనింగ్ హాల్ను పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేస్తూ ,ఒక్క పూటే తరగతులు నడుస్తున్నందున మధ్యాహ్నం పూట పిల్లలను ఎవరిని బయటికి పంపవద్దని, ఎందుకంటే ఎండలు బాగా కాస్తున్నందున పిల్లలు వడ దెబ్బకు గురి అయ్యే అవకాశం ఉందని ఆయన అన్నారు. పాఠ శాలల్లో తగినన్ని ఓఆర్ఎస్ పాకెట్లు అందు బాటులో ఉంచుకోవాలని, ఎవరైనా పిల్లలకు వడదెబ్బ తగిలితే వెంటనే ఆసుపత్రికి తీసుకెళ్లి వైద్య పరీక్షలు చేయించాలని, ప్రతిరోజు పిల్లలకు తప్పనిసరిగా ఓఆర్ఎస్ కలిపిన నీటిని తాగించాలని అన్నారు. సాయంత్రం పూట వాతావరణం చల్లబడిన తర్వాత పిల్లలకు ఆటలు ఆడిపించాలని అన్నారు. పాఠశాలల్లో మెనూ ప్రకారం భోజనము అందిస్తున్నది లేనిది విద్యార్థులను అడిగి తెలుసుకుని, తప్పనిసరిగా మెనూ ప్రకారం పిల్లలకు ఆహారం పెట్టాలని, నిలువ ఉంచిన ఆహార పదార్థాలను ఎప్పటికప్పుడు బయటపడవేయాలని ఆయన అన్నారు. పాఠశాలకు ఏమైనా మైనర్ రిపేర్లు ఉంటే దానికి సంబంధించిన ప్రతిపాదనలు తనకు పంపించాలని ఆయన హెచ్ఎం కు సూచించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల హెచ్ఎం చందు, ఉపాధ్యాయులు రవి, సురేష్, పీఈటీలు వీరన్న, వాసు పాల్గొన్నారు.

## పాన్ షాపులలో పోలీసుల తనిఖీలు




**టేకులపల్లి, ఏప్రిల్ 01, ప్రజాజ్యోతి:**
టేకులపల్లి సీఐ తాటిపాముల సురేష్ ఆధ్వర్యంలో టేకులపల్లి బోడు రోడు సెంటర్ లో ఉన్న పాన్ షాపులలో అకస్మిక తనిఖీలు చేశారు. గంజాయి, ఇతర మాదకద్రవ్యాలు, అసాంఘిక కార్యకలాపాల నియంత్రణ కోసమే పాన్ షాపులపై ఆకస్మిక తనిఖీలు చేపట్టారు. ఇకపై కూడా ఇలాంటి ఆకస్మిక దాడులు కొనసాగుతాయని తెలిపారు. పాన్ షాప్ యాజమాన్యాలు గానీ, మరే ఇతర వ్యక్తులు గానీ నిషేధిత గంజాయి లాంటి మత్తు పదార్థాలు విక్రయించడం, సరఫరా చేయడం లాంటివి చేస్తే అట్టి వారిపై చట్టపరంగా కఠిన చర్యలుతీసుకోవడం జరుగుతుందని తెలిపారు. గంజాయి కి బానిసలు అయిన యువత తమ అమూల్యమైన భవిష్యత్తును నాశనం చేసుకుంటు న్నారని అన్నారు. గంజాయి సేవించే వారిపై కూడా కేసులు నమోదు చేసి జైలుకు పంపడం జరుగుతుంది అని తెలిపారు. అలాగే బహిరంగంగా ధూమ పానం చేయడం, మైనర్ యువత ధూమపానం చేస్తూ కంటబడిన వారి మీద వారి తల్లిదండ్రులపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఈ తనిఖీల్లో టేకులపల్లి ఎస్సై షేక్ సయ్యద్ రహూఫ్, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

## వార్షిక ఉత్పత్తి లో రికార్డు సాధించడం పట్ల సి అండ్ ఎండి హర్షం

**- సి&ఎండి ఎన్ బలరాంను సన్మానించిన అధికారుల సంఘం**



**కొత్తగూడెం, ఏప్రిల్ 01, ప్రజాజ్యోతి:**
ఈ సంవత్సరపు బొగ్గు ఉత్పత్తి లక్ష్యం 70. మిలియన్ టన్నులు సాధించటం తో పాటు అదే..స్థాయిలో 700 లక్షల టన్నుల బొగ్గు రవాణా చేసి..రికార్డు సృష్టించిన.. సందర్భంగా.. సి అండ్ ఎం డి ఎన్. బలరాం ఐ ఆర్ ఎస్ ని.. సి ఎం ఓ ఏ ఐ సింగరేణి విభాగం అధికారుల సంఘం ఆధ్వర్యంలో హైదరాబాద్ సింగరేణి భవన్ లో.. సోమవారం కలసి అభినందించారు. ఈ కార్య క్రమంలో అధికారుల సంఘము అధ్యక్షుడు. లక్ష్మీ పతి గౌడ్, . పి. నర్సింహులు జనరల్ సెక్రెటరీ పోనుగోటి శ్రీనివాస్, వైస్ ప్రసిడెంట్, శ. కిరణ్ రాజ్ కుమార్ జాయింట్ సెక్రటరీ., అదికారులు . పి. మోహనరావు , డా. విష్ణు . మదార్ , హైదరాబాద్ ఆఫీసులో.. కలసి అభినందించారు. అలాగే..సంస్థ. డెరెక్టర్లు. డి. సత్యనారాయణ డైరెక్టర్(ఈ&యం), ఎన్. వి. కె. శ్రీనివాస్ డైరెక్టర్(పా& ఆపరేషన్స్). జి. వెంకటేశ్వర్ రెడ్డి (పి. పి)ని, . ఆల్విన్. పాల్గొన్నారు.

## ఎన్నికల నేపథ్యంలో పోలీసుల విస్తృత తనిఖీలు

**మణుగూరు క్రైమ్, ఏప్రిల్ 1, ప్రజాజ్యోతి**
పార్లమెంట్ ఎన్నికల నేపథ్యంలో స్థానిక డిఎస్పి రవీందర్ రెడ్డి ఆదేశాల మేరకు మణుగూరు పోలీస్ స్టేషన్ పరిధిలో స్పెషల్ డ్రైవ్లో భాగంగా సిఐ సతీష్ కుమార్ పట్టణంలో విస్తృత తనిఖీలు చేపట్టారు. ప్యాసింజర్ వాహనాలను, కార్లు, ఆర్టీసీ బస్సులను క్షుణ్ణంగా పరిశీలన చేశారు. అదేవిధంగా ఎస్సై ప్రసాద్, రాజేష్ మూడు బృందాలుగా ఏర్పడి పాన్ షాప్ లలో గంజాయి, గంజాయి చాక్లెట్లు విక్రయిస్తున్నారన్న సమాచారంతో పాన్ షాప్ లను తనకి చేసినారు.





## పేదప్రజల శ్రేయస్సు కోసం నిరంతర ఉద్యమాలు

**- సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ జిల్లా కార్యదర్శి కెచ్చల రంగారెడ్డి**

**- మాస్ లైన్ ప్రజాపంథా పార్టీలో చేరిన పలువురు బిఎస్పి నాయకులు**



**అశ్వారావుపేట, ఏప్రిల్ 01, ప్రజాజ్యోతి:**
పేదప్రజల శ్రేయస్సు కోసమే సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ నిరంతర ఉద్యమాలు నిర్వహిస్తుందని సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ కొత్తగూడెం జిల్లా కార్యదర్శి కెచ్చల రంగారెడ్డి అన్నారు. మండల పరిధిలోని పేరాయిగూడెం గ్రామపంచాయతీ మోడల్ కాలనీకి చెందిన ఆరు కుటుంబాలు బిఎస్పీ పార్టీని వదిలి ఆ పార్టీ మండల అధ్యక్ష, కార్యదర్శులు పొదిలి వెంకటేశు, కే. శివల ఆధ్వర్యంలో సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ ప్రజాప్రంథా పార్టీలో చేరారు. పార్టీలో చేరిన వారిని కెచ్చల రంగారెడ్డి, పాల్వంచ డివిజన్ కార్యదర్శి గోకినేపల్లి ప్రభాకర్ పార్టీ కండువాలు కప్పి సాదరంగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా రంగారెడ్డి మాట్లాడుతూ కార్మిక వర్గాన్ని ఐక్యం చేసి సోషలిస్ట్ వ్యవస్థ నిర్మాణానికి సిపిఐ ఎంఎల్ కృషి చేస్తుందని అటువంటి లక్ష్యసాధనలో మీరు కూడా భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యుడు అమరలపూడి రాము జిల్లా నాయకులు కంగాలకల్లయ్య మండల కార్యదర్శి వాసం బుచ్చిరాజు తదితరులు పాల్గొన్నారు.

## తునికాకు సేకరణకు ప్రభుత్వం చర్యలు తీసుకోవాలి



**ములకలపల్లి, ఏప్రిల్ 01, ప్రజాజ్యోతి:**
ఏజన్సీ ప్రాంత ఆదివాసియులకు సహజ ఆదాయ వానరైన తునికాకు సేకరణకు ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని సీపీఐ ఎం ఎల్ మాస్ లైన్ జిల్లా కమిటీ సభ్యులు పోతుగంటి లక్ష్మణ్ డిమాండ్ చేశారు. ఈ మేరకు ములకలపల్లి తహసీల్దార్ కార్యాల యంలో వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 2024 తునికాకు సీజన్ లో వేలం కానీ తునికాకు యూనిట్లకు ప్రవబుత్వమే చేపట్టి ఆకు సేకరణకు చర్యలు తీసుకోని 50 ఆకుల కట్టకు రూ 5 ధర నిర్ణయించాలన్నారు. పెండింగ్ బోనస్ తోపాటు, ఆకు సేకరణలో మరణించిన కార్మికులకు 10 లక్షల రూపాయల నష్టం పరిహారం, కల్లాలలో జరిగే పనులన్నీటికి 25 పెంచి, కళ్ళేదారుల కమిషన్ పెంచాలని కోరారు. పాట కానీ యూనిట్లకు ప్రభుత్వమే నడిపించి, పేదలకు ఉపాధి కల్పించాలని అన్నారు. ముఖ్యంగా జిల్లాలోని ఇల్లందు, కొత్తగూడెం, భద్రాచలం, ప్రాంతాలలో బిడిపరిశ్రమలు ఏర్పటు చేసి ఉపాధి కల్పించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఆ పార్టీ మండల కార్యదర్శి కోర్స రామకృష్ణ, మండల కమిటీ సభ్యులు ఎర్రగొర్ల రామారావు, నకిరికంటి నాగేశ్వరరావు, ఒరుగంటి శ్రీను పాల్గొన్నారు.